# యువ హీరోతో సంయుక్తా మీనన్ రొమాన్స్..




టాలీవుడ్ యాక్టర్ బెల్లంకొండ సాయి శ్రీనివాస్ బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో బిజీగా ఉన్నాడని తెలిసిందే. వీటిలో ఒకటి బీఎస్ఎస్ 12. ఈ ఏడాది జులైలో ఈ ప్రాజెక్ట్‌ను ప్రకటించారు. లుధీర్ బైరెడ్డి దర్శకత్వంలో మిస్టిక్ థ్రిల్లర్‌గా తెరకెక్కుతున్న ఈ మూవీని మహేశ్ చందు నిర్మిస్తున్నారు. ఈ సినిమా మరోసారి వార్తల్లో నిలిచింది. ఈ చిత్రంలో భీమ్లానాయక్ ఫేం సంయుక్తా మీనన్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. సంయుక్తా మీనన్ పుట్టినరోజు సందర్భంగా ఈ విషయాన్ని తెలియజేస్తూ ఆమెకు పాత్రకు సం బంధించిన స్టైలిష్, ట్రెండీ లుక్ విడుదల చేశారు. సంయుక్తా మీనన్ ఇందులో సమీర పాత్రలో నటిస్తున్నట్టు పోస్టర్ ద్వారా క్లారిటీ ఇచ్చారు. ప్రొడక్షన్ దశలో ఉన్న ఈ చిత్రానికి సంబంధించిన నటీనటులు, ఇతర సాంకేతిక నిపుణుల వివరాలపై త్వరలోనే టీం క్లారిటీ రానుంది. ఈ మూవీకి లియోన్ జేమ్స్ సంగీతం అందిస్తున్నాడు. దాశరథి శివేంద్ర సినిమాటోగ్రఫర్‌గా పనిచేస్తున్నాడు. సంయుక్తామీనన్ శర్వానంద్ 37లో ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోండగా.. దియా లుక్ ఇప్పటికే నెట్టింట వైరల్ అవుతోంది.

# '96' సినిమాకు సీక్వెల్

తమిళ నటుడు మక్కల్ సెల్వన్ విజయ్ సేతుపతి, త్రిష ప్రధాన పాత్రల్లో వచ్చిన చిత్రం '96'. ప్రేమ్ కుమార్.సీ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రం తమిళంలో బ్లాక్ బస్టర్ అందుకుంది. ఇదే సినిమాను తెలుగులో జాను పేరిటా రీమేక్ చేయగా.. ఇక్కడ కూడా మంచి విజయం సాధించింది. అయితే ఈ సూపర్ హిట్ సినిమాకు సీక్వెల్ రాబోతున్నట్లు దర్శకుడు ప్రేమ్ కుమార్ ప్రకటించాడు. ఆయన దర్శకత్వంలో వస్తున్న తాజా చిత్రం మేయలగన్. (తెలుగులో సత్య సుందరం) కోలీవుడ్ స్టార్ నటులు కార్తీ, అరవింద స్వామి ఈ సినిమాలో కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రాన్ని 2డీ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై సూర్య జ్యోతిక నిర్మిస్తుండగా.. రాజ్ కిరణ్, శ్రీదేవి కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ సినిమాను దసరా కానుకగా సెప్టెంబర్ 27న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా వరుస ప్రమోషన్స్ చేస్తుంది చిత్రబృందం. అయితే రీసెంట్‌గా ఒక ఇంటర్వ్యూలో పాల్గొన్న దర్శకుడు '96' సీక్వెల్‌పై ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. 96 సినిమాకు సీక్వెల్ ఉంటుందని ప్రకటించాడు. అయితే ఈ మూవీకి సీక్వెల్ చేయాలని ముందుగా అనుకోలేదని.. కానీ దానికి వచ్చిన స్పందన వలన సినిమాకు సీక్వెల్ తీయబోతున్నట్లు దర్శకుడు తెలిపాడు. ప్రస్తుతం ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించి స్క్రిప్టు కూడా పూర్తయింది. విజయ్ సేతుపతి, త్రిష డేట్స్ దొరికిన వెంటనే ఈ ప్రాజెక్ట్ మొదలుపెట్టబోతున్నట్లు ప్రేమ్ కుమార్ వెల్లడించారు.



# కాంచనా 4లో దెయ్యంగా బుట్ట బొమ్మ



రాఘవ లారెన్స్ స్వీయ దర్శకత్వంవహిస్తూ, నటించిన చిత్రం ముని. 2007లో విడుదలైన ఈ చిత్రం ఓ మోస్తరు విజయాన్ని నమోదు చేసింది. దానికి కొనసాగింపుగా 2011లో కాంచన చిత్రాన్ని తీసుకువచ్చాడు లారెన్స్. కాంచన అటు తమిళంతో పాటు తెలుగులోను ఘన విజయం సాధించింది. ముఖ్యంగా అర్ధనారీశ్వరి పాత్రలో శరత్ కుమార్, లారెన్స్ నటనకు కాసుల వర్షం కురిసింది. ఆ సినిమాకు సిక్వెల్ గా 2015లో వచ్చిన గంగా ( కాంచన 3) కూడా సూపర్ హిట్ సాధించింది. చాలా కాలంగా దర్శకత్వం పక్కన పెట్టి హీరోగా పలు సినిమాల్లో నటించాడు లారెన్స్. తాజాగా కాంచన -4ను తీసుకురాబోతున్నట్టు ప్రకటించాడు. కాంచన -4 కు సంబంధించి కథ మొత్తం పూర్తయిందని, గత సినిమాల మాదిరిగానే ఏ సినిమా కూడా అలరిస్తుందని ఆ మధ్య ఓ ఇంటర్వ్యూలో తెలిపాడు. తాజాగా ఈ సినిమా నుండి కీలక అప్ డేట్ ఇచ్చాడు లారెన్స్. ఈ సినిమాలో హీరోయిన్ ముంబై భామ టాలీవుడ్ బుట్ట బొమ్మ పూజ హెగ్డేను ఎంపిక చేసారని తెలుస్తోంది.కాంచన -4 ను దాదాపు రూ. 100 కోట్లు బడ్జెట్ లో నిర్మిస్తున్నట్టు యూనిట్ సభ్యుల సమాచారం. కాగా ఈ భారీ బడ్జెట్ సినిమాను బాలీవుడ్ కు చెందిన గోల్డ్ మైన్ మూవీస్ నిర్మిస్తోంది. ప్రస్తుతం ఈ సంస్థ లారెన్స్ హీరోగా హంటర్ సినిమాను నిర్మిస్తుంది. మొదట ఈ సినిమాలో నయనతారకు హీరోయిన్ గా అనుకున్నారు కానీ ఇప్పుడు పూజ వచ్చి చేరింది. త్వరలో షూటింగ్ స్టార్ట్ కాబోతున్న ఈ సినిమా ఏ మేరకు అలరిస్తుందో చూడాలి.

# సెప్టెంబర్ 14న.. #లైఫ్ స్టోరీస్..



అక్షన్ ఎంటర్‌టైన్‌మెంట్ సమర్పణలో వస్తున్న సినిమా #లైఫ్ స్టోరీస్. జీవితంలోని చిన్న, రోజువారీ క్షణాల్ని మనసుకు హత్తుకునే విధంగా చిత్రీకరణతో ప్రేక్షకులను ఆకట్టుకునే విధంగా తీసిన ఒక సంకలన చిత్రం. సెప్టెంబరు 14న విడుదలవుతున్న ఈ చిత్రం ప్రేమ, స్థితిస్థాపకత మరియు అనుబంధం యొక్క చిన్న చిన్న విషయాలను ప్రతిబింబించే వివిధ వయసుల వ్యక్తుల నుండి విభిన్న కథలను తీసుకుని తీసిన సినిమా. సాంప్రదాయక కథనాలలా కాకుండా, #లైఫ్ స్టోరీస్ సింప్లిసిటీగా ఉండే సాధారణ విషయాలలో అందాన్ని కనుగొంటుంది, సాధారణ సంఘటనలు మన జీవితాలపై ఎలా తీవ్ర ప్రభావం చూపగలవో చూపిస్తుంది. యానిమేటర్ నుంచి లైవ్‌యాక్షన్ ఫిల్మ్ మేకింగ్‌లో తన నైపుణ్యాన్ని చూపిస్తూ ఉజ్వల్ కశ్యప్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం దృశ్యమాన కథనాన్ని భావోద్వేగ లోతుతో మిళితం చేసింది. జీవితంలోని నిశ్శబ్దమైన ఇంకా ముఖ్యమైన అంశాలపై దాని ప్రత్యేక దృష్టితో, #లైఫ్ స్టోరీస్ అన్ని వయసుల ప్రేక్షకుల జీవితాలకు దగ్గరగా తీసిన చిత్రం. ప్రతి ప్రేక్షకుడి సినిమాతో కనెక్ట్ అవుతారు. సామాన్య జీవితాలకు దగ్గరగా ఉండే సినిమా #లైఫ్ స్టోరీస్.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY PURAM MAHESHWAR PRINTED AT HARI HARA ART PRINTERS, H.NO. 6-185, TOOPRAN, DIST. MEDAK, TELANGANA-502336. AND PUBLISHED AT H.NO. 4-50/18, KALLAKAL, VILL-KALLAKAL,(PO), KALLAKAL, (M) MANOHARABAD, DIST, MEDAK, TELANGANA-502336,
**EDITOR : PURAM MAHESHWAR.** RNI NO : TELTEL/2006/17154, CELL : 8008609999